జీఎస్ఐ ఆధ్వర్యంలో నేడు వాక్‌థాన్

మన్సూరాబాద్, మార్చి 1: భారతీయ భూ వైజ్ఞానిక సర్వే సంస్థ(జీఎస్ఐ) 175 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా నగరంలోని సంజీవయ్య చిల్డ్రన్స్‌పార్క్ సమీపంలో వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్ఐ సదర్న్ రీజియన్, జీఎస్ఐ టీఐ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు వాక్ థాన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశాభివృద్ధి కోసం 175 సంవత్సరాలుగా జీఎస్ఐ చేస్తున్న సేవలను తెలిపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీఎస్ఐ దక్షిణ క్షేత్ర కార్యాలయం నిర్వహించిన పనులపై రాసిన సావనీర్‌ను సంస్థ సీనియర్ అధికారులు ఆవిష్కరిస్తారని వివరించారు. వాక్ థాన్ సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ నుంచి ప్రారంభమై నెక్లెస్ రోడ్డు మీదుగా స్ఫూర్తి స్థల్ వరకు చేరి తిరిగి సంజీవయ్య చిల్డ్రన్స్ పార్కు చేరుకుంటుందని పేర్కొన్నారు.

పలువురికి సాహితీ పురస్కారాలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1 : శాంతా బయోటెక్ అధినేత, పద్మభూషణ్ డాక్టర్ కేఐ వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలోని శాంతా-వసంతా ట్రస్టు 2025కుగాను సాహితీ పురస్కారాలను ప్రకటించింది. వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారాన్ని ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు, ప్రవచనకర్త ప్రాచార్య శలాక రఘునాథశర్మకు, కోడూరు వెంకట రమణారెడ్డి సేవారత్న పురస్కారాన్ని ఉద్యోగ సోపానం పత్రికా సంపాదకుడు ఎస్‌వీ సురేష్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఆబిడ్స్ తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాల్‌లో మార్చి 9న ఉదయం 10గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్కరికీ లక్ష రూపాయల నగదు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరించనున్నారు. సాహితీవేత్తలు తిరుమల శ్రీనివాసాచార్య, ఎల్లూరి శివారెడ్డి, కె. శివారెడ్డి, వేటూరి ఆనందమూర్తి, ఎం.ఎస్ ప్రసాద్, డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, జె. చెన్నయ్య, తాడేపల్లి పతంజలి, మృణాళిని, బసవశంకరరావు, వెంకటరాయుడు పాల్గొంటారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, మార్చి 1 : మలక్‌పేట నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పాతబస్తీ పంజేషాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ.. వచ్చే రంజాన్, హోలీ పండుగలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా కొత్తగా చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, శానిటేషన్, హార్టికల్చర్ శాఖల అధికారులు, మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల

రేషన్ కిట్ల పంపిణీ

రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని మలక్‌పేట నియోజకవర్గంలోని వివిధ మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మోయాజన్లకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల రంజాన్ కిట్లను అందజేశారు. శనివారం సాయంత్రం చావుని డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన రంజాన్-ఏ- కరీం కార్యక్రమంలో ఆయన వారికి రేషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సలాం షాహిద్, సల్మాన్, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సనాతన ధర్మ గ్రంథం ప్రతి పాఠశాలలో ఉండాలి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1: రాచకొండ మల్లికార్జునరావు రచించిన సనాతన ధర్మం గ్రంథం ప్రతి పాఠశాలలో ఉండవలసిన పుస్తకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. యువకళావాహిని ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత రాచకొండ మల్లికార్జున రావు రచించిన సనాతన ధర్మం గ్రంథావిష్కరణ కార్యక్రమం రెడ్‌హిల్స్‌లో గల రమణాచారి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. గ్రంథాన్ని ఆవిష్కరించిన మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ధర్మం కోసం పాటుపడుతూ జీవనం సాగించాలని ఆకాంక్షించారు. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడు తూ.. నేటి అధునాతన సమాజానికి సనాతనధర్మం గ్రంథం ఎంతో అవసరమని అన్నారు. సాహితీవేత్తలు శ్రీధర ప్రభావతి, గుదిబండ వెంకట రెడ్డి, రాచకొండ శేషాద్రి, సినీ రచయిత డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత కార్తిక్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు


బీఆర్ఎస్ యువ నేత కార్తిక్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు

కందుకూరు, జనవరి 1 : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు బీఆర్ఎస్ యువజన నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శనివారం ఉదయం ఆయన నివాసానికి పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, సామ సురేందర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పొట్టి ఆనంద్, వెంకటేశ్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సన్మానించారు. కార్తిక్‌రెడ్డి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని, విజయానికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు.

అహల్యా బాయి హోల్కర్ జయంతి వేడుకలు

సుల్తాన్‌బజార్, మార్చి 1: అహల్య బాయి హోల్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి తరం మహిళలు ఆమె బాటలో నడవాలని సెంటర్ ఫర్ పాజిటివ్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతవరం చంగాల కవిత అన్నారు. శనివారం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏబీఆర్ఎస్ఎం సంయుక్త ఆధ్వర్యంలో అహల్య బాయి హోల్కర్ 300 జయంతి వేడుకలను పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ.. అహల్యబాయి జీవితం ఎంతో గొప్పదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హిందీ డాక్టర్ జెఎన్ జగన్ మాట్లాడారు.

ముగిసిన డిజిటల్ వ్యాపార పురోగతి సదస్సు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1 : డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకుని వ్యాపారరంగంలో విప్లవాత్మకమైన మార్పులతో పురోగతిని సాధించాలని వక్తలు సూచించారు. కింగ్‌కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఎంబ్రాసింగ్ ద డిజిటల్ ఏజ్ స్ట్రాట్రజీస్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ బిజినెస్ అండ్ బిల్డింగ్ రిసిలెంట్ ఈకో సిస్టమ్స్ అనే అంశంపై జరిగిన జాతీయ స్థాయి సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సదస్సులో సీటీఓ రీ సస్టైనబుల్ లిమిటెడ్ గ్లోబల్ చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ డాక్టర్ సుజీవ్ నాయర్, ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి వై.జహంగీర్ పాల్గొని డిజిటల్ టెక్నాలజీని అన్వయించుకుని వ్యాపారాల అభివృద్ధి పాత్రపై ప్రసంగించారు. నిపుణులు డాక్టర్ సీమ నజినీన్, వినోద్ జేమ్స్, యోగేశ్, శ్రీనివాస్ దుల్పల,డాక్టర్ ప్రమాద వర్మవి, ప్రొఫెసర్ పాట్రిక్, డేవిడ్ మారియో, అనురాధారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ కె.మర్రెడ్డి, ప్రిన్సిపాల్ ఆంటోనీ సాగయరాజా, వైస్ ప్రిన్సిపాల్ ఎ.ప్రణీత, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ నగునూరి శ్రీనివాస్, ప్రొఫెసర్ అనిత ప్రసంగించారు.

మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

కందుకూరు, మార్చి 1 : మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నరసింహ, మండల శాఖ అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం వారు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో గానుగపేట జంగయ్య, చిర్ర సాయిలు, కే. జంగయ్య, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహేశ్వరంలో..

బడంగ్‌పేట : మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణలో అమరులైన మాదిగలకు నివాళులర్పించారు. అమరుల ఆశయాలు కొనసాగిస్తామని శపథం చేశారు. ఎంఎస్సీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగాళ్ళ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టగళ్ళ ప్రశాంత్ మాదిగ, మహేశ్వరం మండల ఇన్‌చార్జి బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలాధ్యక్షుడు ఎర్ర గణేశ్ మాదిగ, ఎంఎస్సీ మండలాధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, అర్జున్, మహేందర్, గంగారం అర్జున్, ఎర్ర రాజు, దశరథ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట : శివాజీ చౌక్ వద్ద మాదిగ అమరులకు నివాళులర్పిస్తున్న బొర్ర రవి తదితరులు

బాలాపూర్‌లో..

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని శనివారం బాలాపూర్ మండలం శివాజీచౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. మాదిగ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోర్ర రవి మాదిగ, మస్కూరి శ్రీశైలం, మస్కూరి సుధాకర్, సురేశ్, డీకే నరసింహ, శ్రీనివాస్, ప్రకాశ్, మౌలాలి శీను, రవి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనుల పూర్తికి కృషి : ఎమ్మెల్యే

కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, కార్పొరేటర్ శ్వేత తదితరులు

సైదాబాద్, మార్చి 1 : ఐఎస్ సదన్ డివిజన్‌లోని లక్ష్మీ నగర్‌కాలనీ, పూర్ణోదయ కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న నాలా పనులను శనివారం సాయంత్రం యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, కార్పొరేటర్ జంగం శ్వేత, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, పార్క్ మెయింటెనెన్స్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని కార్పొరేటర్ శ్వేత ఎమ్మెల్యేకు వివరించారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఈ ఏకాంబరం, ఏఈ శిరీష, హార్టికల్చర్ మేనేజర్ యమున, సుష్మ, మధు, ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ, వాటర్ వర్క్స్ మేనేజర్ మినాజ్, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తేవాలి

సైదాబాద్ మార్చి 1 : కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ జీఏకాలనీలో కమ్యూనిటీ హాల్ విస్తరణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు రామకృష్ణ, రమేశ్, ఆనంద్,కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్‌బీహెచ్ జీఏ కాలనీలో కమ్యూనిటీ హాల్ విస్తరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి

రిటైర్డ్ ఉద్యోగికి ఘన సన్మానం

మన్సూరాబాద్, మార్చి 1: నాగోల్ డివిజన్ బండ్లగూడ జీఎస్ఐ సంస్థలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన మధిర సత్యనారాయణ వీడ్కోలు సమావేశం శనివారం ఆ సంస్థ స్టేట్ యూనిట్ కార్యాలయంలో యూనిట్ డైరెక్టర్, హెడ్ ఆఫీసర్ సచిన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సూరజ్ దామోజీ పట్బాజే ముఖ్యఅతిథిగా హాజరై మధిర సత్యనారాయణ కుటుంబ సభ్యులను సన్మానించారు. 40 ఏండ్లపాటు జీఎస్ఐలో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ మాట్లాడుతూ..విశ్రాంత జీవితం సమాజసేవ కోసం వినియోగిస్తానన్నారు. అధికారులు ఎల్‌పీ సింగ్, ఎస్ఎన్ పాత్ర, అన్నుమన్ ఆచార్య,ఆర్. సచిన్, హర్మోహన్ మిశ్రా, తారకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కమర్షియల్ టాక్స్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన


కొత్తపేట కమర్షియల్ ట్యాక్స్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్, మార్చి 1: కొత్తపేట డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీలో శనివారం కార్పొరేటర్ పవన్‌కుమార్ జీహెచ్ఎం సీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రూ. 34లక్షలతో చెపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఏఈ షరీఫ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుని కోరారు. అనంతరం కాలనీలోని రోడ్లను పరిశీలించారు. కాలనీలో రోడ్లన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలని చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తరలించాలని శానిటైజేషన్ సూపర్ వైజర్ ప్రేమ్‌కు సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రవీందర్, విశ్వేశ్వర్‌రావు, నర్సింగ్‌రావు, దీక్షితులు, రాములు, రాజు, రామకృష్ణ, సురేందర్‌చారి, ప్రదీప్ కుమార్, తిరుమల, వెంకట్‌రెడ్డి, మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కవాడిగూడ, మార్చి 1: ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎస్ యూసీఐ (కమ్యూనిస్టు) పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎస్‌యూసీఐ-సి కేంద్ర కమిటీ సభ్యులు కె.శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మురహరి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి పి.తేజ, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, జానీ బాషా, బ్రేక్ త్రూ సొసైటీ రాష్ట్ర ఇన్‌చార్జి గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరల పెరుగుదల, విద్య, వైద్యం, ప్రైవేటీకరణ, నిరుద్యోగం, మద్యం, డ్రగ్స్, పోర్నోగ్రఫీ వ్యసనం లాంటి సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు, రైతులు కార్మికులపై శ్రమదోపిడీ విపరీతంగా మారిందన్నారు. సంక్షోభ పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించాల్సిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించాయని మండిపడ్డారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలను మాత్రం కాపాడేందుకు పాకులాడుతున్నాయని ఆరోపించారు. ధర్నాలో ఎస్‌యూసీఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను తక్షణమే అమలు చేయాలి

సికింద్రాబాద్, మార్చి1: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన చేపట్టారు. సీతాఫల్‌మండి పోస్టాఫీస్ ఆవరణలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి, ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే ప్రకటించాలి అని పోస్ట్ కార్డుల ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జీహెచ్ఎంసీ కన్వీనర్ గుండుదయానంద్ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి జగన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రమేష్ కురుమ, ఇతర నాయకులు, నాయకురాళ్లు ఎర్ర జ్యోతి, పింకీ, విజయ, రాణి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

- పలు పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం

ఆర్కేపురం, మార్చి 1: దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించగల శక్తి సైన్స్‌కు మాత్రమే ఉన్నదని డీఆర్‌డీఎల్ సీనియర్ సైంటిస్ట్ సంతోష్ అన్నారు. శనివారం ఆర్కేపురం డివిజన్ గౌతమ్ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైంటిస్ట్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్ అంతా సైన్స్‌దేనని పేర్కొన్నారు. విద్యార్థులను కొత్త ఆవిష్కరణల వైపు ఆసక్తి కలిగేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ప్రిన్సిపాల్ నరసింహ తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌చార్జి రోహిణి తదితరులు ఉన్నారు.

ఆర్కేపురం : విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న సీనియర్ సైంటిస్ట్ సంతోష్

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

వనస్థలిపురం : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని వనస్థలిపురం సీఐ శ్రీనివాస్ అన్నారు. వనస్థలిపురం లయోలా మారుతీశ్వరి స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..చిన్నారులు తయారుచేసిన నమూనాలు విజ్ఞానదాయకంగా ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, చిన్నారులు ఆ దిశగా ప్రయాణించాలని సూచించారు. ఏఐ వంటి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు ప్రపంచాన్ని శాసిస్తోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో లయోలా విద్యాసంస్థల చైర్మన్ రంగనేని వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వనస్థలిపురం : లయోలా పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ని పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్

కాకతీయ పాఠశాలలో..

మన్సూరాబాద్ : సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రూపొందించిన కాకతీయ స్పేస్ సెంటర్, రిఫ్లక్షన్ ఆఫ్ లైట్, కనెక్షన్ ఆఫ్ హీట్, ఆస్ట్రాయిడ్ ప్రయోగం, ఏఐ టెక్నాలజీ, హైపర్‌మాల్ తదితర నమూనాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కాకతీయ స్కూల్స్ వైస్ చైర్మన్ ఎన్. వెంకట్‌రెడ్డి ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ రమేశ్‌చంద్ర, పాఠశాల డైరెక్టర్ బీవీడీ రవిప్రసాద్, రాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలిస్తున్న పాఠశాల వైస్ చైర్మన్ వెంకటరెడ్డి

జాబ్‌మేళాకు విశేష స్పందన

వనస్థలిపురం, మార్చి 1: కొంగర కలాన్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీ హస్తినాపురంలోని ఎఎంఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జాబ్‌మేళాకు హాజరై ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరు ఉద్యోగం పొందడం ద్వారా ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేలమందికి ఉపాధి కల్పిస్తున్న ఫాక్స్‌కాన్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ఉమేశ్‌గౌడ్, మణిశ్రీ, పెద్ద ఎత్తున ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

రవీంద్రభారతి, మార్చి1: ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లో మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యకోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేక కూలీలుగా మారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల చెల్లిస్తేనే పరీక్ష హాల్‌టిక్కెట్లు, సర్టిఫికెట్లు ఇస్తామని తెగేసి చెప్పడంతో చాలామంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువులకు దూరమవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బూర శ్రీనివాస్‌గౌడ్, బండి నరేశ్, చంద్రమోహన్ రాయ్, గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం కోసం శ్రమించిన వీరులను స్మరించుకోవాలి

చార్మినార్,మార్చి 1: సమాజం కోసం అహర్నిశలు శ్రమించిన వీరులను నిత్యం స్మరించుకోవాలని తెలంగాణ ఉన్న త విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం సిటీ కాలేజీలో నిర్వహించిన చరిత్ర విస్మరించిన వారి త్యాగాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్య త అన్నారు. చరిత్ర విస్మరించిన యోధురాలు, లోకమాత అహల్యాబాయి హోల్క ర్ మూడువందల జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్ఫూర్తిదాయకమైన అహల్యాబాయి పాలనా విధానాలు, ఆమె చేసిన ప్రజోపయోగకరమైన కార్యక్రమాలను గురించి తెలుసుకోవాలని విద్యార్థులకు ఆ యన సూచించారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అహల్యాబాయి మూడు శతాబ్దాల పూర్వం పురుషులకు మాత్రమే పరిమితమైన రాజ్